# ఇం..కొకప్పుడు



## దేవిప్రియ

ఇప్పటి కవిత్వం

# భయప్రాయం

కలం ఒంటి మీద
సిరాచెమట చుక్కలు గుచ్చుకుంటున్నాయి
గాలి బిగదీయకముందే
ఊపిరి ఆగిపోతున్నట్టయి పోతోంది,

ఊగుతున్న నీడలేవో
నా మీద తూలిపడుతున్నట్టు
ఎన్నడూ చూడని రంగులేవో
నా ముందు చిందు లేస్తున్నట్టు,

ఎప్పుడూ ఊహించని ఉప్పెన యేదో
పక్కన యెక్కడో పొంచివున్నట్టు...
నేననుకుంటున్నట్టు నా గుండె
కొట్టుకుంటున్నది నాలోపల కానట్టు,

నేననుకుంటున్నట్టు నేను ఇన్నాళ్ళూ
వింటున్న అంతర్‌స్వరం నాది కానట్టు,

# భస్మవాటిక

**మె**రుపుల మాలలు
మెడలో ధరించి తిరిగి కవుల కళ్ళల్లో
ఈ భీతావహ ఆగ్రహమేమిటి?

జీవితాశ వెలుగులు
వెదజల్లుతూ మసలే రచయితల పలుకుల్లో
ఈ నైరాశ్యనిస్పృహలనిప్పుకణికలేమిటి?

సామాజిక వివక్షతో పోరాడేవాళ్ళు
నేడిలా విషవర్షధారలలో
తడిసి అడుగులు జారే దుస్థితి యెందుకు?

రక్తసిక్తమవుతున్న మాట
పోటెత్తుతున్న విద్వేష అసహనంలో
పొర్లిపొర్లి దు:ఖపడుతున్నదేమిటి?

స్వేచ్ఛా విహంగాల కాళ్ళకి
దారాలు కట్టి చీకటి వలలోకి
లాగి గాయపరుస్తున్న ఈ అరాచకమేమిటి?

# ప్రశ్నలు

ప్రశాంతంగా ప్రవహిస్తున్న నదిలో
ఈ ఆకస్మిక కలకలం యేమిటి?
నిర్మలంగా నిగారిస్తున్న గగనంలో
హఠాత్తుగా ఈ ఉరుములేమిటి?
అలికిడి లేకుండా మగతలో వున్న నేలలో
ఉన్నట్టుండి ఈ ప్రకంపనలేమిటి?
ఏమైంది ఈ ప్రసన్న ఉద్యానవనానికి,
ఏం జరిగింది ఈ ఉద్వేగ సౌధంలో,
ఎప్పుడూ లేనిది ఈ కన్నీటి జడివాన యేమిటి?
రెండు పిల్లల ఈ లేడిని
ఎవరు బాణంతో గాయపరిచారు?
నా గుండెల మీద పెరిగిన
నా గారాల తల్లిని ఎవరు
నిప్పుల మీద నడిపిస్తున్నారు?
నిశ్చలంగా సాగిపోతున్న ప్రయాణం
ఎందుకిలా అతలాకుతలమవుతోంది?
పెను గాలులకి కూడా చలించని

# ఆగని పాట

**ఆ**మెకి ఇష్టమైన పాటలు
లోలోపల కిక్కిరిసి వినిపిస్తున్నాయి,
తెలిసీతెలియని రాగాలతో
వచ్చీరాని సంగీతంతో నేను ఆలపించడం
ఆమె మళ్ళీమళ్ళీ పాడమనడం;
ఆమె గునగునమనే భక్తిగీతాలు
ఒకటో రెండో, ముక్కలు ముక్కలై
అనంతంగా తీగసాగుతున్నట్టు ఇంకా నాలోపల,
ఏదో సాంప్రదాయిక వాయిద్యం మోగిసూ
పిల్లగాలి తుంపరలతో గొంతుకలిపి పాడుతున్న
ఒక అరేబియా సుందరిలా ఆమె,
నా శ్రావ్యలోకంలో రాగఝురులు పొంగిస్తూ
నాలుగు దశాబ్దాలు నాతో
కలిసి చేసిన ఆలాపన ఇంకా
సాధనలా కొనసాగుతున్నట్టు
ఇంకా ఆమెకి ఇష్టమైన ఆ పాటలు

# జీవ చలనం

**ఆ**గిపోయిన వాళ్ళవెంట
ప్రపంచమంతా ఆగిపోదు,
మూగబోయిన పాటవెంట
శబ్దసంచయమంతా స్తంభించిపోదు,
ఒక్కసారి కలయ చూడు
ఏదీ నిలిచిపోలేదు,
అలజడిగా, సంరంభంగా
లోకమంతా సాగిపోతోంది,
కేరింతలు, ఉత్సవాలు, వేడుకలు
మహాసభలు, ఊరేగింపులు
ఏదీ ఎక్కడా నిలిచిపోదు,
ఈ లోకానికి మరేప్రపంచంతోనూ
ఎటువంటి ప్రమేయమూ లేదు,
భూమితో తెగతెంపులు చేసుకుని
జీవనయానం నుంచి ప్రాణగమనం నుంచి
విరమించుకున్న ఎవరినీ ఈ నేల

# రెండు తీరాలు

**ఆ**వల
చంద్రుడి అడుగుజాడల కోసం
వెతుక్కుంటున్న శ్రావణమేఘాల ఆకాశం,
తీరానికివెళ్ళి తిరిగిరాని
అలల కోసం కలలు కంటున్న వర్షాకాల సముద్రం,
అడుగు లేని మడుగులో
అంధకారఅగాధంలోకి మునిగిపోతున్న
బతుకుపడవ;
ఈవల
సమస్త నిరాకారవాయువునీ
ఒక విశ్వవ్యాప్తశంఖం చేసి పూరిస్తున్న
మహామానవ చేతన,
తూరుపు పడమరల మధ్య వేలాడుతున్న
ఆద్యంతరహిత కాలసర్పపు కుబుసాన్ని
రెపరెపలాడుతున్న జెండాగా
ఆనందబాహువులతో యెత్తి యెగరవేస్తున్న నేను,

# తుది

అల్లకల్లోలంగా వున్న ఈ
దేశంలో సముద్రాలకున్న సంవేదన కూడా
పౌరమానవుడికి లేదెందుకు?
లక్షల కోట్ల జాతి ధనం
దోచి దాచిన దొంగలకి
దొరల ముద్రవేసి ఇంకా వేటాడమని
ఎడతెగని క్యూలకి వేలాడుతున్న
వోటుజింకల మీదికి వదులుతున్నా
తిరగబడడానికి కాకపోయినా
పారిపోడానికైనా కాలు కదపరెందుకు?
పౌరుషేయ వేదాలూ పురాణాలూ నరాలలోకి
ఎక్కించిన పునర్జన్మకర్మ వలయం
విచ్ఛిన్నమై యెప్పుడు లేస్తాడు ఇక్కడి మనిషి?
పలకా బలపం పట్టనివ్వకుండా
ప్రశ్నోపనిషత్తు బోధిస్తామంటారేమిటి?

# నక్షత్ర పథంలో..

*We are all in the gutter. But some of us are looking at the stars. - Oscar Wilde*

*మనమందరం మురికి గుంటలోనే పడి వున్నాం. అయితే మనలో కొందరం నక్షత్రాల వైపు చూస్తున్నాం. – ఆస్కార్ వైల్డ్*

**పు**ట్టిన తరువాత
తొలిసారి గుక్కపట్టి యేడ్చిన తరువాత
తల్లి చనుబాలఅమృతం
మొదటిగుటక వేసిన తరువాత
అమ్మ పొత్తిళ్ళలో చిన్నిచిన్ని
కాళ్ళూ చేతులూ ఆడించిన తరువాత
కొందరం ఫ్యాక్టరీల మీద
పీఠం వేసుకుని కూర్చుంటాం,
అనేకులం చెమట చెరువులలో ఈత నేర్చుకుని
ఈదుకుంటూ వెళ్ళి కర్మాగారాల పళ్ళచక్రాలలో పదే పదే దూరి
పదే పదే బయటికి రావడం బతుకుతెరువుగా మార్చుకుంటాం,
కొందరం కోట్లరూపాయల కార్లలో తిరుగుతాం
కొందరం సైకిళ్ళ, మోటారు సైకిళ్ళ చక్రాలమై

# ఒంటరి వేకువ

**ఈ** దిగులు
భూమికన్నా బరువు
ఈ వగపు
ఏటికన్నా లోతు
ఈ కోత
కత్తికన్నా పదును
ఈ అదును
క్షణం కన్నా కురుచ...

ఇన్ని పక్షుల మధ్య
ఒక పిట్టపిల్ల ఏకాంత కువకువ...

ఇన్ని మబ్బుల నడుమ
ఒక మబ్బుతునక ఒంటరి మెలకువ...

# అందాకా...

**పి**డికెడు మట్టిలోనో
గుప్పెడు బూడిదలోనో
కలిసి యెవ్వరితోనూ పంచుకోకుండా నిష్క్రమించడానికి
మనకీ చదువులెందుకు ఆలోచనలెందుకు
లోలోపల నిద్రపట్టని ఈ అశాంతి యెందుకు?
లోకమంతటా
వికసించి వడలి వికసించిన
మానవ నాగరికతల నిరంతర
మధన పరంపరల పర్యవసానాన్ని యేమరిచి
ఇందాకా పయనించాడా మనిషి?
అంధమానవ సప్తవర్ణ స్వప్నాలకి
అష్టమవర్ణాన్ని అద్దిన అద్భుత రహస్య హస్తాన్ని
ముద్దాడపోతే ఆకాశాన్నీ భూమినీ ఇంత విభ్రమంగా
అలంకరించేవా మన మామూలు చేతులు?
ఆహారం కోసం వేటాడుతూ వేటలో ఆహారమవుతూ
దశలుదశలుగా అంచెలంచెలుగా

# అన్రిశంశ్య

అహింస ఆర్తిని దాటి
'అన్రిశంశ్య' దయార్ద్ర భావన
అవతలికి ప్రసరిస్తుందా?
అడివిలో నిశ్చలంగా చెట్టులా నిలిచి ఉండి
ఆ రెండు పిచ్చుకలని తలమీద గూడు కట్టుకోనిచ్చిన
జాజలి పరోపకార పరిపక్వత,
హిరోషిమా మానవ హనన దృశ్యాలు చూసి
తదనంతర బాంబుల వర్షాన్ని నిలిపి వేసిన ట్రూమన్,
కళింగ యుద్ధ ప్రాణవిధ్వంసంతో
బుద్ధుడి పాదముద్రల వెంట నడిచివెళ్ళిన అశోకుడు
పేదల శ్రమదోపిడి అర్థమై సమాన ధర్మం కోసం
పరితపించిన మహాశయమార్క్సు,
వెంటపడి సురలోక ద్వారం వరకు వచ్చిన
ఊరకుక్కని తనతో రానివ్వని స్వర్గాన్ని తిరస్కరించిన ధర్మరాజు,
ప్రతికూల ప్రపంచానికి యెదురొడ్డి,
పదేపదే విఫలమవుతున్నా దీనజన బాహుళ్యం కోసం

# ఒంటరితనపు వల

నేను లేని నిన్ను పలుమార్లు
ఊహించి చింతలో మునిగాను కానీ
నువ్వు లేని నన్ను ఎన్నడూ
ఏ క్షణంలోనూ ఊహించలేకపోయాను;
నా జీవనసన్నివేశం నుంచి
నువ్వు అకస్మాత్తుగా అంతర్ధానమై
నా నవనాడులూ కుంగిపోయి
నేనొక ఏకాంతపువలలో చిక్కి గిలగిలలాడుతూ
లోపల ఏ చీకటిమూలనో నక్కివున్న
దైహికరుగ్మతలన్నీ
నా మీద బహిరంగయుద్ధానికి దిగి
నా బలహీనతలన్నీ
అంతర్యవనిక మీద త్రిగుణీకృత
పిశాచఛాయలై వికృతనాట్యమాడుతూ...
నా చేతనని
మబ్బులు లేని వాన ఒకటి ముంచెత్తినట్టు

# ఇంకొ..క..ప్పు..డు

**ఉ**లిక్కిపడి నడిరేయి
నిద్రనుంచి లేచి తలయెత్తి
చీకటికళ్ళతో మబ్బులవెనక చుక్కలా
మసకమసకగా వెలుగుతున్న బెడ్‌లైటుని చూసినప్పుడు,

ఆ క్షణం అర్ధం కాలేదు ఆ
క్షీణకాంతి లోపలిదో బయటిదో;
నిరాధార చరమాంక చలనంలో ఈదులాడుతూ
హఠాత్తుగా ఏదో ఒక ఘనీభూతసరస్సులో
నిశ్చేష్టంగా నిలువునా చిక్కుకుపోయినట్టు..
నడిచివచ్చిన దారులతోపాటు
నడవవలసిన దారులుకూడా
అన్నీ మూసుకుపోయినట్టు,

సకలదశలలో సాగరతీరదీపగోపురాలై
రారమ్మని నన్ను లోనికి లాక్కున్న
దశదిశలూ నా కళ్ళముందే అదృశ్యమైనట్టు,

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Inkokappudu**

* * *